నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్ర
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం జూలై 18 2025
suryachitramagazine@gmail.com











# టాలీవుడ్ దర్శకుల రెమ్యూనరేషన్లు

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర






రెమ్యూనరేషన్ అనగానే మనం ఎక్కువగా ఆలోచించేది. హీరో.. హీరోయిన్ లేదా ఇతర నటీనటుల గురించి కానీ ప్రస్తుతం మనం ఇక్కడ టాలీవుడ్‌లో దర్శకుల రెమ్యూనరేషన్ గురించి మాట్లాడుకుందాం. దర్శకులు రెమ్యూనరేషన్ వారి క్రేజ్ వారి కథల పట్ల ప్రేక్షకుల ఆదరణ, సినిమా విజయాలు, మార్కెట్ డిమాండ్, బడ్జెట్ స్కేల్‌పై ఆధారపడి ఉంటుంది. దర్శకుల రెమ్యూనరేషన్లు హీరోలతో సమానంగా లేదా అంతకంటే ఎక్కువగా ఉంటాయి. కొందరు దర్శకులు తమ సినిమాల లాభాల్లో వాటాలు కూడా తీసుకుంటారు.

**ఎస్.ఎస్. రాజమౌళి:** బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్ వంటి పాన్-ఇండియా విజయాలతో రాజమౌళి టాలీవుడ్‌లో అత్యధిక రెమ్యూనరేషన్ తీసుకునే దర్శకుడు. ఆయన సినిమాకు 100- 200 కోట్ల రూపాయలు వసూలు చేస్తాడని, కొన్నిసార్లు లాభాల్లో షేర్ కూడా తీసుకుంటాడని అంచనా.

# టాలీవుడ్ దర్శకుల రెమ్యూనరేషన్లు

సందీప్‌రెడ్డివంగా, “అర్జున్ రెడ్డి”, “యానిమల్” వంటి విజయవంతమైన చిత్రాలతో టాలీవుడ్, బాలీవుడ్‌లో గుర్తింపు పొందిన దర్శకుడు. 2024-25 సమాచారం ఆధారంగా, ఆయన రెమ్యూనరేషన్ సినిమాకు సుమారు 20-40 కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా. పాన్-ఇండియా చిత్రాలైతే, ఆయన లాభాల్లో షేర్ కూడా తీసుకోవచ్చు, దీనివల్ల ఆదాయం మరింత పెరుగుతుంది. సందీప్ వంగా వివాదాస్పద కథాంశాలు, వాణిజ్య విజయాలు ఆయన డిమాండ్‌ను గణనీయంగా పెంచాయి.

**సుకుమార్:** పుష్ప సిరీస్‌తో పాన్-ఇండియా స్థాయిలో గుర్తింపు పొందిన సుకుమార్ సినిమాకు 20-50 కోట్ల రూపాయలు తీసుకుంటాడు. ఆయన కథ, స్క్రీన్‌ప్లే నైపుణ్యం, వాణిజ్య విజయాలు ఆయన రెమ్యూనరేషన్‌ను పెంచాయి.

**త్రివిక్రమ్ శ్రీనివాస్:** అత్తారింటికి దారేది, గుంటూరు కారం వంటి విజయవంతమైన చిత్రాలతో త్రివిక్రమ్ సినిమాకు 15-30 కోట్ల రూపాయలు వసూలు చేస్తాడు. ఆయన సంభాషణలు, కథాగమనం ఆయన డిమాండ్‌ను నిలబెట్టాయి.

**నాగ్ అశ్విన్:** కల్కి 2898 వంటి భారీ బడ్జెట్ చిత్రాలతో నాగ్ అశ్విన్ రెమ్యూనరేషన్ 10-20 కోట్ల రూపాయల మధ్య ఉంటుందని అంచనా. ఆయన సృజనాత్మక దర్శనం, సాంకేతిక నైపుణ్యం ఆయన రెమ్యూనరేషన్‌ను మరింత పెంచుతాయి.

**కొరటాల శివ:** ఆచార్య, భరత్ అనే నేను వంటి చిత్రాలతో కొరటాల శివ సినిమాకు 10-20 కోట్ల రూపాయలు తీసుకుంటాడు. అయితే, ఇటీవలి విఫలమైన చిత్రాల వల్ల ఆయన రెమ్యూనరేషన్‌లో కొంత తగ్గుదల ఉండవచ్చు.

పూరీ జగన్నాథ్: ఇస్మార్ట్ శంకర్ వంటి విజయాలతో పూరీ సినిమాకు 8-15 కోట్ల రూపాయలు వసూలు చేస్తాడు. ఆయన వేగవంతమైన షూటింగ్ శైలి, యూత్ ఆకర్షణ ఆయన డిమాండ్‌ను కొనసాగిస్తున్నాయి.

**సుజిత్:** సాహో, రన్ రాజా రన్ వంటి చిత్రాల దర్శకుడు సుజిత్ సినిమాకు 5-10 కోట్ల రూపాయలు తీసుకుంటాడు. ఆయన యాక్షన్, కమర్షియల్ చిత్రాలకు డిమాండ్ ఉంది, కానీ ఇటీవల సినిమాల ఫలితాలు రెమ్యూనరేషన్‌ను ప్రభావితం చేయవచ్చు.









3వ పేజీలో...

నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం







2వపేజీ తరువాయి...

**సంపత్ నంది:** రచ్చ, గౌతమ్ నంద వంటి చిత్రాలతో పేరు తెచ్చుకున్న సంపత్ నంది సినిమాకు 3-6 కోట్ల రూపాయలు వసూలు చేస్తాడని అంచనా. ఆయన చిత్రాలు మాస్ ఆడియన్స్‌ను ఆకర్షిస్తాయి.

**అట్లీ:** తమిళ చిత్రాలతో (జవాన్, తెరి) ఖ్యాతి గడించిన అట్లీ టాలీవుడ్‌లో కూడా డిమాండ్‌లో ఉన్నాడు. ఆయన సినిమాకు 20-30 కోట్ల రూపాయలు, పాన్-ఇండియా చిత్రాలైతే లాభాల్లో షేర్‌తో సహా ఎక్కువ తీసుకుంటాడని సమాచారం.

**బుచ్చిబాబు సనా:** ఉప్పెన, రంగస్థలం (సహాయ రచయితగా) వంటి చిత్రాలతో బుచ్చిబాబు సినిమాకు 5-10 కోట్ల రూపాయలు వసూలు చేస్తాడు. ఆయన కథలు గ్రామీణ నేపథ్యంతో ఆకట్టుకుంటాయి.



**మోహన్ కృష్ణ ఇంద్రగంటి:** జెంటిల్‌మెన్, సమ్మోహనం వంటి చిత్రాలతో పేరు తెచ్చుకున్న ఇంద్రగంటి సినిమాకు 3-7 కోట్ల రూపాయలు తీసుకుంటాడని అంచనా. ఆయన సౌమ్యమైన, కుటుంబ కథాంశాలకు డిమాండ్ ఉంది.

**సురేందర్ రెడ్డి:** ధృవ, సైరా నరసింహ రెడ్డి వంటి భారీ చిత్రాల దర్శకుడు సురేందర్ రెడ్డి సినిమాకు 8-15 కోట్ల రూపాయలు వసూలు చేస్తాడు. ఆయన యాక్షన్, హై-బడ్జెట్ చిత్రాలకు పేరు.

**మారుతి:** ప్రతి రోజూ పండగే, ఈ రోజుల్లో వంటి కమర్షియల్ కామెడీ చిత్రాలతో మారుతి సినిమాకు 3-6 కోట్ల రూపాయలు తీసుకుంటాడని అం చనా. ఆయన తక్కువ బడ్జెట్‌తో విజయవంతమైన చిత్రాలకు గుర్తింపు.

**ప్రశాంత్ నీల్:** కేజీఎఫ్, సలార్ వంటి పాన్-ఇండియా విజయాలతో ప్రశాంత్ నీల్ అత్యధిక డిమాండ్‌లో ఉన్నాడు. ఆయన సినిమాకు 30-50 కోట్ల రూపా యలు, లాభాల్లో షేర్‌తో సహా ఎక్కువ వసూలు చేస్తాడని సమాచారం. శేఖర్ కమ్ముల, “ఆనంద్”, “ఫిదా”, “లవ్ స్టోరీ”, “కుబేర” వంటి విజయ వంతమైన చిత్రాల దర్శకుడు, టాలీవుడ్‌లో సౌమ్య మైన కథాం శాలకు, భావోద్వేగ నిర్మాణానికి పేరుగాంచాడు. ఆయన రెమ్యూ నరేషన్ సిని మాకు సుమారు 8-15కోట్ల రూపాయలు ఉంటుందని అం చనా. పాన్-ఇండియా చిత్రాలు లేదా భారీ బడ్జెట్ ప్రాజెక్టుల విషయంలో ఆయన లాభాల్లో షేర్ కూడా తీసుకో వచ్చు, దీనివల్ల ఆదాయం మరింత పెరగవచ్చు. ఆయన సృజనా త్మకత, కథల ఎంపిక, కుటుంబ ప్రేక్షకులను ఆకర్షించే నైపుణ్యం ఆయన డిమాండ్‌ను నిలబెట్టాయి. దర్శ కుడు, టాలీవుడ్‌లో సౌమ్యమైన కథాంశాలకు, భావోద్వేగ నిర్మా ణానికి పేరుగాంచాడు. ఆయన రెమ్యూనరేషన్ సినిమాకు సు మారు 8-15 కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా. పాన్-ఇండియా చిత్రాలు లేదా భారీ బడ్జెట్ ప్రాజెక్టుల విషయంలో ఆయన లాభాల్లో షేర్ కూడా తీసుకో వచ్చు, దీనివల్ల ఆదా యం మరింత పెరగవచ్చు. ఆయన సృజనాత్మకత, కథల ఎం పిక, కుటుంబ ప్రేక్షకులను ఆక ర్షించే నైపుణ్యం ఆయన డిమాండ్‌ను నిలబెట్టాయి.











సూర్య www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూలై 18 2025





# ఓటీటీలో సినిమాల జాతర...

ఎప్పటిలాగే ఈ వారం కూడా బోలెడు సినిమాలు, సీరీస్ లు ఓటీటీ, థియేటర్ ప్రియులకు వినోదాన్ని పంచేందుకు సిద్ధమయ్యాయి. అయితే ఈ వారం పెద్ద అదిరిపోయే కంటెంట్ ఉంది.

వీటిలో ముఖ్యంగా తెలుగు నుంచి నాగార్జున. ధనుష్ నటించిన కుబేర, బెల్లంకొండ




హీరోల సినిమాలేమి లేకపోవడంతో చిన్న సినిమాలేది హవా! యాక్షన్, థ్రిల్లర్ నుంచి కామెడీ వరకు ఈ వారం అలరించే సినిమాల పూర్తి లిస్ట్ ఇక్కడ చూసేద్దాం.

ఈ వారం దేశవ్యాప్తంగా ఓటీటీల్లో సినిమాలు, వెబ్ సిరీస్‌లు సందడి హై రేంజ్‌లోనే ఉండనుంది. ఒకదాన్ని మించి మరోటి అనేలా దాదాపు రెండు వందల వరకు కంటెంట్ డిజిటల్ స్ట్రీమింగ్‌కు వచ్చేస్తోంది. వీటిలో అన్ని భాషల నుంచి

సాయి శ్రీనివాస్, మనోజ్, నారి రోహిత్ నటించిన భైరవం రెండు స్ట్రెయిట్ తెలుగు చిత్రిలు ఉండగా మిగతా వన్నీ ఇతర భాషల సినిమాలు, సిరీస్‌లు ఉన్నాయి.

వాటిల్లో ప్రధానంగా హాలీవుడ్ నుంచి హౌ టు ట్రెయిన్ యువర్ డ్రాగన్, మాగన్2, అన్‌టేమ్డ్ వంటి చిత్రాలతో పాటు అక్షయ్ కుమార్ లేటెస్ట్ హిట్ చిత్రం హౌస్‌ఫుల్5, భూత్ నిల్ వంటి చిత్రాలతో పాటు మోస్ట్ ఎక్సైటెడ్ స్పెషల్ ఓపీఎస్ ఉన్నాయి.

జూనియర్

రాజకీయ నాయకుడు, వ్యాపార వేత్త గాలి జనార్దన్ రెడ్డి కుమారుడు కిరిటీ రెడ్డి హీరోగా పరిచయమవుతున్న 'జూనియర్ ' ఈనెల 18న థియేటర్స్ లో విడుదల కానుంది. ఇందులో యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్ గా సందడి చేయనుంది. ఇప్పటికే ఈమూవీ నుంచి విడుదలైన 'వైరల్ వయ్యారి' సినిమాకు కావాల్సి నంత బజ్ క్రియేట్ చేసింది.

కొత్తపల్లిలో ఒకప్పుడు

రానా దగ్గుబాటి సమర్పణలో మనోజ్ చంద్ర, మోనికా హీరోహీరోయిన్లుగా నటించిన ఈ చిత్రం కూడా జూలై 18న విడుదల కానుంది. దీంతో మరో రెండు సినిమాలు పోలీస్ వారి హెచ్చరిక, వచ్చినవాడు గౌతమ్ కూడా అదే రోజు ప్రేక్షకుల ముందుకు రానున్నాయి.

ఓటీటీ సినిమాలు

అమెజాన్ ప్రైమ్

కుబేరా: జూలై 18 నుంచి స్ట్రీమింగ్

జీ5

భైరవం - జూలై 18 నుంచి స్ట్రీమింగ్
సత్తమమ్ నీదియుమ్ (తమిళ సిరీస్) - జూలై 18
ద భూత్ని - జూలై 18 నుంచి స్ట్రీమింగ్

నెట్‌ఫ్లిక్స్‌జి

వీర్ దాస్: ఫూల్ వాల్యూమ్ - జూలై 18 నుంచి స్ట్రీమింగ్
అపాకలిప్స్ ఇన్ ద ట్రాపిక్స్ - జూలై 14
ద ఫ్రాగ్రంట్ ఫ్లవర్ సీజన్ 1 - జూలై 14

హాట్?స్టార్

స్టార్ ట్రెక్ సీజన్ 3 - జూలై 18
కోయిటల్, హీరో అండ్ బీస్ట్ - జూలై 15
స్పెషల్ ఓపీఎస్ సీజన్ 2 - జూలై 18

నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం జూలై 18 2025


బ్లాక్‌బస్టర్ వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్ నుంచి రానున్న 'వార్ 2' గురించి ప్రస్తుతం దేశమంతా ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఈ యాక్షన్ ఓరియెంటెడ్ స్పై డ్రామాని యష్ రాజ్ ఫిల్మ్స్ గ్రాండ్‌గా నిర్మించింది. ఈ 'వార్ 2' చిత్రం మరో ముప్పై రోజుల్లో బాక్సాఫీస్ వద్ద విధ్వంసం సృష్టించేందుకు రానుంది. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో హృతిక్ రోషన్, ఎన్టీఆర్, కియారా అద్వానీ నటించిన సంగతి తెలిసిందే. ఈ హై-ఆక్టేన్ స్పై థ్రిల్లర్ ఆగస్టు 14న తెరపైకి గ్రాండ్‌గా రానుంది. 'వార్ 2' ముప్పై రోజుల్లో రానుందని తెలిసేలా మేకర్లు తాజాగా ఓ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో ప్రధాన పాత్రల్ని చూపించిన తీరు ఆకట్టుకుంటోంది. ఈ త్రయానికి చిత్రంలో ఉన్న ఇంపార్టెన్స్ చూపించేలా ఈ పోస్టర్‌ను డిజైన్ చేశారు. ఈ కొత్త పోస్టర్ అభిమానులలో ఉత్సాహాన్ని పెంచేసింది. హిందీ, తెలుగు, తమిళ భాషలలో విడుదల కానున్న 'వార్ 2' ఈ సంవత్సరంలోనే బిగ్గెస్ట్ రిలీజ్‌గా రికార్డులు క్రియేట్ చేయబోతోంది.






# బర్త్‌డే స్పెషల్

జూలై 19 హాస్య కిరీటి రాజేంద్ర ప్రసాద్ బర్త్ డే. ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ సీనియర్ నటుడి సినీ ప్రయాణంలో ఆసక్తికరమైన విషయాలు తెలుసుకుందాం. సీనియర్ నటుడు డా. రాజేంద్ర ప్రసాద్ గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు. కామెడీకి కేరాఫ్ అడ్రెస్‌గా నిలిచిన గొప్ప నటుడాయన. గత నాలుగు దశాబ్దాలకుగా తనదైన హాస్యంతో అందరినీ నవ్విస్తూ 'నవ్వుల రారాజు'గా, 'కామెడీ కింగ్'గా, 'హాస్య కిరీటి'గా తెలుగు ప్రేక్షకులను హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. కామెడీ హీరోగానే కాకుండా విలక్షణమైన పాత్రలు పోషించి 'నట కిరీటి' అనిపించుకున్నారు. రాజేంద్ర ప్రసాద్ పూర్తి పేరు గద్దె రాజేంద్ర ప్రసాద్. ఆయన 1956 జులై 19న కృష్ణా జిల్లా నిమ్మకూరుకు దగ్గరలోని దొండపాడు గ్రామంలో ఒక మధ్య తరగతి కుటుంబంలో జన్మించారు. సిరామిక్ ఇంజనీరింగ్‌లో డిప్లోమా చేశారు. వెంటనే ఒక కంపెనీలో ఉద్యోగం వచ్చినా, మరీ చిన్నపిల్లాడిగా కనిపించడంతో రాజీనామా చేయాల్సి వచ్చిందట. నందమూరి తారకరామారావు ఫ్యామిలీతో రాజేంద్ర ప్రసాద్ కుటుంబానికి మంచి పరిచయం ఉంది. ఇరువురి ఊర్లు సమీపంలోనే ఉండటం వల్ల తరచుగా ఎన్టీఆర్‌ను కలుస్తూ ఉండేవారట. అలా చిన్నప్పటి నుంచే ఎన్టీ రామారావుని చూస్తూ పెరిగిన ప్రసాద్.. ఆయన ప్రోత్సాహంతోనే సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టారు. ఎన్టీఆర్ నటించిన 'తాతమ్మ కల' షూటింగ్ చూసిన తర్వాత రాజేంద్ర ప్రసాద్ సినిమాల్లోకి రావాలని అనుకున్నారట.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం

# చిత్ర



‘చి ల సౌ’ సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించిన రహానీ మొదటి సినిమాతోనే యూత్ లో మంచి ఫాలోయింగ్ తెచ్చుకుంది. కేవలం అందానికే పరిమితం కాకుండా నటనకు ప్రాధాన్యమున్న పాత్రలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ఈ ముద్దుగుమ్మ చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ.. తన నటన, గ్లామర్‌తో అందరికీ సుపరిచితురాలైంది. తెలుగుతో పాటు ఇతర భాషల్లోనూ సినిమాలు చేస్తూ, విభిన్న కథలను ఎంచుకుంటూ ప్రేక్షకులను మెప్పిస్తోంది. గ్లామర్ పాత్రలకు దూరంగా, నటనకు స్కోప్ ఉన్న పాత్రలను ఎంచుకుంది. హిట్: ది ఫస్ట్ కేస్, హర్ చాప్టర్ 1 వంటి క్రైమ్ థ్రిల్లర్స్‌తో తన నటనా సామర్థ్యాన్ని నిరూపించుకుంది. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టీవ్ గా కనిపిస్తుంటుంది ఈ ముద్దుగుమ్మ. తరచూ గ్లామరస్ ఫొటో షూట్లతో అభిమానులను ఆకట్టుకుంటుంది. తాజాగా వెకేషన్‌లో చిల్ అవుతున్న ఫొటోలను షేర్ చేసింది. స్టైలిష్ మిడ్డీలో రుహానీ ఫోజులు నెట్టింట వైరల్ అవుతున్నాయి. రుహానీ తెలుగులో సైంధవ్, శ్రీరంగ నీతులు, ఆపరేషన్ వాలెంటైన్, పలు సినిమాల్లో మెరిసింది.





తమిళ, తెలుగు. మలయాళ చిత్రాల్లో కథానాయకిగా తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న నటి ఐశ్వర్యా మీనన్. తమిళనాడులోని ఈరోడ్‌లో జన్మించిన ఈ వయ్యారి తన అందంతో కుర్రకారు మనసు దోచేసింది. చేసింది తక్కువ సినిమాలైన మంచి క్రేజ్ ఉంది ఈ వయ్యారి. తాజా సోషల్ మీడియా వేదికగా కొన్ని ఫొటోస్ పోస్ట్ చేసింది. చీరలో ఈ ముద్దుగుమ్మను చుసిన కుర్రాళ్లు ఆ ఫోటోలను కాస్త వైరల్ చేస్తున్నారు. మీరు కూడా ఈ ఫోటోలపై ఓ లుక్కెయ్యండి. 8 మే 1995న జన్మించింది అందాల తార ఐశ్వర్య మీనన్. ఈమె కుటుంబం కేరళలోని చేందమంగళని చెందినది. తమిళనాడులోని ఈరోడ్‌లో వెల్లలార్ మెట్రిక్యులేషన్ స్కూల్‌లో పాఠశాల విద్యను అభ్యసించింది ఈ ముద్దుగుమ్మ. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నుండి ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్ పట్టా పొందింది ఈ బ్యూటీ. బాలాజీ మోహన్ దర్శకత్వంలో కధలిల్ సోదప్పువదు యెప్పడి అనే తమిళ చిత్రంతో చలనచిత్ర అరంగేట్రం చేసింది ఈ వయ్యారి. తర్వాత తమిళ రొమాంటిక్ డ్రామా చిత్రం యాపిల్ పెన్నేలో తొలిసారిగా కోమలవల్లి అనే పేరుతో కథానాయకిగా నటించింది. 2013లో రమేష్ దర్శకత్వంలో దావసల అనే చిత్రంలో కథానాయకిగా కన్నడ ప్రేక్షకులకు పరిచయం అయింది ఈ వయ్యారి భామ.



RX100 మూవీ హీరోయిన్ మరోసారి తన పరువాలు చూపిస్తూ సోషల్ మీడియాలో కుర్రవాళ్ల చూపులకు వల విసురుతోంది. ఫస్ట్ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన ఈముద్దుగుమ్మ తర్వాత నెగిటివ్ షేడ్ ఉన్న పాత్రతో కుర్రాళ్ల హృదయాల్ని గెలుచుకున్న ఈ అమ్మడు ఇప్పుడు తన క్లీవేజ్ పార్ట్ చూపిస్తూ కుర్రాళ్ల హార్ట్ బ్లాస్టర్ చేస్తోంది. పాయల్ రాజ్‌పూత్‌కి టాలీవుడ్‌లో అవకాశాలు వచ్చినప్పటికి సక్సెస్ మాత్రం దరిదాపుల్లోకి కూడా రావడం లేదు. అందుకే సోషల్ మీడియాని అడ్డాగా మార్చుకొని అందాలను ఎర వేస్తోంది. తన హాట్ హాట్ సొగసులు చూపిస్తూ ఫోటోలకు బోల్డ్ లుక్స్‌తో పోజులిచ్చింది. రీసెంట్‌గా ఐరన్ చేస్తున్నట్లు బిల్డప్ ఇస్తూ బ్యూటిఫుల్ స్మైల్, కలర్ ఫుల్ డ్రెస్సులో అదరగొట్టింది. హీరోయిన్‌కి ఉండాల్సిన అన్నీ క్వాలిటీస్ ఉన్నప్పటికి ఫస్ట్ సినిమాలో నెగిటివ్ షేడ్ ఉన్న పాత్ర చేయడం వల్లే ఏమో ఆమెను అలాంటి పాత్రలకే పరిమితం చేశారు డైరెక్టర్లు. ఇక కుర్రవాళ్లు కూడా ఆమెను అలాగే అందాలు ఆరబోసే పాత్రల్లో కనిపిస్తేనే చూడాలని ముచ్చటపడుతున్నారు.



శ్రద్ధా దాస్ భారతీయ సినీనటి. పలు తెలుగు చిత్రాలలో కూడా నటించింది. ఈమె తెలుగులో పది సినిమాలకుపైగా నటించింది. డార్లింగ్, ఆర్య , మరో చరిత్ర, అధినేత, టార్గెట్, మొగుడు వంటి హిట్ చిత్రాలలో నటించింది. శ్రద్ధా తెలుగులోనే కాకుండా హిందీ, కన్నడ, మళయాళం వంటి భాషల్లో కూడా నటించింది.

శ్రద్ధాదాస్ సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉంటుంది. సినిమాల సంగతి పక్కన పెడితే కుర్రకారును తన అందాలతో హీటెక్కించడమే పనిగా పెట్టుకుంది ఈ భామ. అప్పుడెప్పుడో తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. సిద్ధు ఫ్రమ శ్రీకాకుళం సినిమాతో వచ్చిన ఈ కుర్ర బ్యూటీ.. ఇప్పటికీ ఏదో ఒక ఛాన్స్ అంటూ వెయిట్ చేస్తోంది. తెలుగులో పెద్దగా ఛాన్సులు రాకపోయేసరికి అప్పట్లో బెంగాలీ సినిమాల్లోకి వెళ్లింది. అటు నుంచి బాలీవుడ్‌లో కూడా కొన్ని సినిమాలు చేసింది. కానీ ఎక్కడా స్టార్ ఇమేజ్ మాత్రం దక్కలేదు ఈ భామకి. దాంతో తిరిగి టాలీవుడ్‌కు వచ్చింది. ఇక్కడ బుల్లితెరపై కొన్ని ప్రోగ్రామ్స్ చేసింది. కానీ అక్కడ కూడా కేవలం గ్లామర్‌ను నమ్ముకుంది.

అందుకే అక్కడ కూడా నిలదొక్కుకోలేక బయటకొచ్చేసింది. ఇప్పుడు ఈవెంట్లు చేసుకుంటూ బిజీగా గడుపుతోంది. అదే టైమ్‌లో ఏ చిన్న సినిమా అవకాశాలు వచ్చినా సరే చేసేస్తోంది. ఇప్పుడు తాజాగా సోషల్ మీడియాలో మరోసారి తన అందాలతో రచ్చ చేసింది. ఇందులో టాప్ స్లీవ్‌లెస్ డ్రస్‌లో హీటెక్కించేస్తోంది. యమ నాటుగా కనిపిస్తున్న ఈ బ్యూటీ.. ఇందులో కత్తిలాంటి చూపులతో హీటెక్కిస్తోంది. ఇంత ఘాటుగా చూపించడం ఆమెకు కొత్తేం కాదనుకోండి.

సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం చిత్ర
శుక్రవారం జూలై 18 2025




రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ప్రజెంట్ చేస్తున్న రూరల్ కామెడీ 'కొత్తపల్లిలో ఒకప్పుడు'. కంచరపాలెం, ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య వంటి విమర్శకుల ప్రశంసలు పొందిన చిత్రాలతో అనుబంధం కలిగిఉన్న నటి-చిత్రనిర్మాత ప్రవీణ పరుచూరి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. పరుచూరి విజయ ప్రవీణ ఆర్ట్స్ ఈ ప్రాజెక్టును నిర్మిస్తోంది. మనోజ్ చంద్ర, మోనికా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఫస్ట్ లుక్, టీజర్ ట్రైలర్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా ఈ నెల 18న సినిమా విడుదల అయింది. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రవీణ పరుచూరి సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

మీరు నిర్మాత, నటి కదా.. డైరెక్షన్ వైపు రావాలని ఆలోచన ఎప్పుడు వచ్చింది? ?

నాకు డైరెక్షన్ చేయాలని ఆసక్తి ఎప్పటి నుంచో ఉంది. చిన్నప్పుడు నుంచిసినిమాలు అంటే పిచ్చి. నేను ఆంధ్ర నాట్యం నేర్చుకున్నాను. తర్వాత కూచిపూడి. అలా నటన సంగీతం సాహిత్యం గురించి పరిచయం ఏర్పడింది. అమెరికాలో యాక్టింగ్ క్లాసెస్ కి వెళ్ళాను. అక్కడ ఫిలిం మేకింగ్ సంబంధించి ఒక షార్ట్ కోర్సు చేశాను. డైరెక్టర్ అనేది చాలా డిఫికల్ట్ క్రాఫ్ట్. ప్రొడక్షన్ చేసి నేర్చుకోవాలని నిర్ణయించకున్నాను. నా గత రెండు సినిమాలు అన్ని క్రాఫ్ట్స్ మీద అనుభవాన్ని ఇచ్చాయి.

ఈ కథ ఎలా మొదలైంది?

కరోనా సమయంలో అందరం బాధపడ్డాం. ఒక డాక్టర్ గా ఇంకా ఎక్కువ బాధ ఉండేది. ఆ సమయంలో నేను సినిమాల గురించి ఎక్కువ ఆలోచించలేదు. మరో సినిమా చేస్తానని కూడా అనుకోలేదు. అప్పుడు మిక్కీ మేయర్ గారి కొలాబరేషన్ లో షార్ట్ ఫిలిం చేశాను. తరువాత ఒకసారి ఇండియాకు వచ్చాను. ఈ కథ ఆలోచన అప్పుడే పుట్టింది. ఇది కంచరపాలెం లాగానే ఒక మంచి ఎంటర్టైనర్ అవుతుందనే నమ్మకం వుంది.

ఈ సినిమాలో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది ?

నా క్యారెక్టర్ చాలా ఫన్ అనిపించింది. ఊర్లో ఉండే మహిళలు కాస్త టఫ్ గా ఉంటారు. నాది కూడా అలాంటి టఫ్ క్యారెక్టర్. నా పర్సనాలిటీకి చాలా డిఫరెంట్ గా ఉండే క్యారెక్టర్ ఇది. ఇందులో నాకు రెండు అద్భుతమైన సీన్స్ ఉన్నాయి. పుష్ప సినిమాలో జాతర సీన్ ఎంత పవర్ఫుల్ గా ఉంటుందో ఇందులో అలాంటి ఒక సీక్వెన్స్ ఉంది. అది తప్పకుండా మీ అందరిని అలరిస్తుందని భావిస్తున్నాను. ఈ సినిమాకి చాలా మంచి స్క్రీన్ ప్లే కుదిరింది. అలాగే చాలా మంచి విజువలైజేషన్ ఉంది.

మీరు డాక్టర్ కదా వృత్తిపరంగా చాలా బిజీగా ఉంటారు. అలాంటిది మీకు సినిమాలు చేయాలని ఆలోచన ఎలా వచ్చింది?

డాక్టర్ గా నిరంతరం ప్రాక్టీస్ లో ఉంటాను. అలాంటి సమయంలో క్రియేటివ్ అవుట్లెట్ కావాలి. చిన్నప్పుడు నుంచి సినిమా అంటే ఆసక్తి ఉండడంతో సినిమా చేస్తే అలాంటి ఒక క్రియేటివ్ అవుట్లెట్ దొరుకుతుందని భావించాను. కంచరపాలెంకి అవసరమై యాక్టింగ్ చేశాను. ఈ సినిమాలో కూడా క్యారెక్టర్ చాలా ఫన్ గా ఉంది. అయితే నేను ఎప్పుడు కూడా డైరెక్టర్ కావాలనే అనుకున్నాను.

ఈ సినిమా ట్రైలర్ చూస్తే హారర్, సూపర్ నేచురల్ ఎలిమెంట్ కనిపిస్తోంది ?

హారర్ కాదు గాని ఇందులో సూపర్ నేచురల్ ఎలిమెంటు ఉంది. మనకి చాలామంది గ్రామ దేవతలు ఉన్నారు. మనికి చాలా వాటిపై విశ్వాసం,నమ్మకం ఉంటుంది. నాకు ఈ నమ్మకాలు మీద మొదటి నుంచి చాలా ఆసక్తి. ఈ సినిమాల్లో అలాంటి ఒక నమ్మకాన్ని చాలా న్యూట్రల్ గా చూపించడం జరిగింది.

-నాకు తెలుగు సినిమాలంటే చాలా ఇష్టం. ఒక మంచి కథ చెప్తే తెలుగు ఆడియన్స్ ఎప్పుడు కూడా గొప్ప మనసుతో చూస్తారు. ఇప్పటివరకు చేసిన రెండు సినిమాలను కూడా చాలా అద్భుతంగా ఆదరించారు. ఈ సినిమాను కూడా ఆదరిస్తారనే ఆదరించి ప్రోత్సహిస్తారనే నమ్మకం ఉంది.

ఇప్పటివరకు చేసిన మూడు సినిమాలు కూడా ఉత్తరాంధ్ర నేపథ్యంలోనే చేశాను. ఇకపై ఒక సినిమా చేసే అవకాశం వస్తే సిటీ బ్యాక్ డ్రాప్‌తో చేయాలని ఉంది.

ఈ సినిమా ప్రివ్యూస్‌కి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. చిన్నపిల్లలకి యూత్ కి పెద్దవాళ్ళకి అందరికీ నచ్చింది. ఇది ఒక మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్.

ఈ ప్రాజెక్టులో బిగ్గెస్ట్ ఛాలెంజ్

ఈ సినిమాకి బిగ్గెస్ట్ ఛాలెంజ్ టైం. సినిమా చేస్తూనే మెడిసిన్ కి గ్యాప్ ఇవ్వడం పోస్ట్ ప్రొడక్షన్ చూసుకోవడం ఇవన్నీ కూడా ఛాలెంజింగ్ గా అనిపించింది.

రానా గారి గురించి ?

రానా గారు కేరాఫ్ కంచరపాలెం నుంచి మమ్మల్ని ఎంతగానో ప్రోత్సహిస్తున్నారు. ఈ సినిమా ఆయనకి చాలా నచ్చింది ఆయన ఈ సినిమాని ప్రజెంట్ చేయడం ఒక గౌరవంగా భావిస్తున్నాము.

ఈ సినిమా నుంచి మీరు ఏం నేర్చుకున్నారు?

ఏదైనా సాధించాలంటే విల్ పవర్ ఉండాలి. ఎన్ని కష్టాలు వచ్చినా మనం అనుకున్నది సాధించగలం. అది ఈ సినిమా నేర్పింది.

ఇప్పటివరకు ఈ సినిమాకు వచ్చిన బెస్ట్ కాంప్లిమెంట్ ఏమిటి ?

మొన్న ప్రెస్ మీట్ లో ఒకరు బీఈ సినిమా పెద్ద వంశీ గారి సినిమా లాగా ఉందని' చెప్పారు. అది నాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఈ సినిమా చూస్తున్నప్పుడు కూడా ఒక జంధ్యాల గారి సినిమా లాగా మన చుట్టూ జరుగుతున్న కథలాగే అనిపిస్తుంది.

భవిష్యత్తులో ఎలాంటి సినిమాలు చేయాలనుకుంటున్నారు?

ఈ సినిమా ఆడియన్స్ కి నచ్చి మంచి విజయాన్ని ఇస్తే మరిన్ని సినిమాలు చేయాలని ఉంది. నాకు ఒక యాక్షన్ సినిమా చేయాలని కోరిక ఎప్పటినుంచో ఉంది. ఒక మంచి మార్షల్ ఆర్ట్ ఫిలిం చేయాలనే ఉంది.

సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం జూలై 18 2025




ప్రముఖ రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త గాలి జనార్ధన్ రెడ్డి కుమారుడు కిరీటి రెడ్డి, రాధాకృష్ణ దర్శకత్వం వహించిన యూత్ ఎంటర్‌టైనర్ 'జూనియర్'తో హీరోగా అరంగేట్రం చేస్తున్నాడు. శ్రీలీల హీరోయిన్ గా నటిస్తోంది. జెనీలియా కీలక పాత్ర పోషిస్తున్నారు. వారాహి చలన చిత్రం బ్యానర్‌పై రజని కొర్రపాటి నిర్మిస్తున్నారు. ఈ సినిమా పాటలు చార్ట్‌బస్టర్ హిట్ అయ్యాయి. టీజర్, ట్రైలర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రానికి స్టార్ సినిమాటోగ్రాఫర్ కె.కె. సెంథిల్ కుమార్ డివోపీగా పని చేస్తున్నారు. సినిమా జూలై 18న రిలీజ్ అయింది. ఈ సందర్భంగా సినిమాటోగ్రాఫర్ కె.కె. సెంథిల్ కుమార్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

దాదాపు 13 ఏళ్ల తర్వాత సౌత్ సినిమా సినిమా చేస్తున్నారు. జూనియర్ లో మిమ్మల్ని అంతగా ఎట్రాక్ట్ చేసిన ఎలిమెంట్ ఏమిటి?
– ఈ ప్రాజెక్టు మూడేళ్ల క్రితం నా దగ్గరికి వచ్చింది. అయితే చేయాలా వద్దా అనేది ఇంకా డిసైడ్ చేసుకోలేదు. రితేష్ ఈ కథ గురించి నాకు చాలా పాజిటివ్ గా చెప్పారు. ఒకసారి విన్న తర్వాత నిర్ణయం తీసుకో అన్నారు. దర్శకుడు ఆ కథ, అందులో నా పాత్రను చెప్పిన విధానం నాకు ఎంతగానో నచ్చాయి.

## 'జూనియర్'లో ఇప్పటివరకూ చేయని చాలా డిఫరెంట్ క్యారెక్టర్ చేశాను

-నేను బిగినింగ్ నుంచి ఎప్పుడూ చేయని కొత్త క్యారెక్టర్స్ చేయాలనే ఉద్దేశంతోనే సినిమాలు చేస్తూ వచ్చాను. ఇందులో నా పాత్ర చాలా స్పెషల్. ఇప్పటి వరకు ఇలాంటి క్యారెక్టర్ చేయలేదు. అందుకే తప్పకుండా సినిమా చేయాలి అనిపించి చేశాను. ఈ సినిమా ఒక అద్భుతమైన ప్యాకేజ్. దేవి శ్రీ ప్రసాద్, సెంథిల్ కుమార్ వీళ్ళ అందరితో పనిచేయడం రీయునియన్ లా అనిపించింది.

ట్రైలర్ లో చూసినప్పుడు మీ క్యారెక్టర్ చాలా సీరియస్ గా ఉంటుందని అనిపించింది?
సీరియస్ అనడం కంటే ఒక మంచి బాస్ క్యారెక్టర్. సినిమా ముందుకెళ్తున్న కొద్ది ఆ క్యారెక్టర్ లో చాలా మార్పులు వస్తాయి. అవన్నీ కూడా చాలా కొత్తగా ట్రీట్ చేశారు డైరెక్టర్.
కిరీటి గురించి?
నేను ఇప్పటివరకు చాలామంది కొత్త నటులతో పనిచేశాను. అయితే కిరీటి మాత్రం చాలా కాన్ఫిడెంట్ యాక్టర్. అద్భుతమైన డాన్సర్, పెర్ఫార్మెన్స్ అన్నీ వండర్ఫుల్ గా చేశాడు. చాలా హార్డ్ వర్కింగ్ చేసి కంప్లీట్ ఎఫర్ట్ పెట్టాడు.

సెంథిల్ గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది?
మేము కలిసి సై సినిమా చేశాం. ఆయన బాహుబలి ఆర్ఆర్ఆర్ లాంటి అద్భుతమైన సినిమాలు చేసి వచ్చారు. చాలా రోజుల తర్వాత ఆయనతో కలిసి పనిచేయడం చాలా ఆనందంగా అనిపించింది.

మీరు కెరీర్ చాలా పీక్ స్టేజ్ లో ఉన్నప్పుడు సినిమాలకి బ్రేక్ ఇచ్చారు కదా..ఆ రిగ్రేట్ ఏమైనా ఉందా?
లేదండి. జీవితమన్నప్పుడు అన్ని ఉంటాయి. అయితే ఎన్నో అద్భుతమైన సినిమాలు చేశాను. బొమ్మరిల్లు హాసిని వెరీ మెమొరబుల్ క్యారెక్టర్. అలాగే హ్యాపీలో మధుమతి, కథ సినిమా.. ఇప్పటికీ ఆడియన్స్ నా క్యారెక్టర్స్ పేరుతోనే నన్ను పిలుస్తుంటారు. అది ఒక నటిగా చాలా గొప్ప ఆనందాన్ని ఇస్తుంది.

యాక్టింగ్ ని ఇకపై కొనసాగిస్తారా?
కచ్చితంగా. మంచి క్యారెక్టర్స్ వస్తే నటించడానికి నేను సిద్ధంగా ఉన్నాను. చిన్న క్యారెక్టర్ అయినా గుర్తుండిపోయే క్యారెక్టర్ చేయడం నాకు ఇష్టం.

జూనియర్ సినిమా లో ఆడియన్స్ మిమ్మల్ని ఎలా చూడబోతున్నారు?
నిజానికి ఇప్పుడు ఇప్పటివరకు చేయని క్యారెక్టర్ ఈ సినిమాలో చేశాను. ఆడియన్స్ ఎలా రిసీవ్ చేసుకుంటారనే ఎక్సయిట్మెంట్ నాకూ ఉంది. జూలై 18 కోసం ఎదురుచూస్తున్నాను.

మీకు డ్రీమ్ రోల్స్ ఏమైనా ఉన్నాయా?
ఇండస్ట్రీలోకి రావడం, ఇన్ని పాత్రలు చేయడం, ప్రేక్షకుల నుంచి విశేషమైనటువంటి అభిమానాలు పొందడం ఇదంతా కూడా నాకు ఒక డ్రీమ్ లాగా అనిపిస్తుంది. ఇంతకుమించిన డ్రీమ్ ఏమీ లేదు.

శ్రీలీల గురించి?
శ్రీలీల అమేజింగ్ డాన్సర్. అద్భుతమైన పెర్ఫార్మర్. చాలా ఎనర్జిటిక్ గా ఉంటుంది.

దేవిశ్రీప్రసాద్ మ్యూజిక్ గురించి?
దేవిశ్రీప్రసాద్ అద్భుతమైన కంపోజర్. ఆయన ఒక సినిమాలో ఉండడం బ్లెస్సింగ్. ఆయన చాలా పాజిటివ్ గా ఉంటారు. ప్రతి సినిమాకి ఒక అద్భుతమైన ఎనర్జీ తీసుకొస్తారు. ఇందులో వైరల్ వయ్యారి పాట సూపర్ హిట్ అయింది. రితేష్ కి కూడా ఆ పాట చాలా ఇష్టం.
నిర్మాత సాయి గురించి?
ఈ ప్రాజెక్ట్ గురించి సాయిగారే చెప్పారు. చాలా సపోర్ట్ చేశారు. చాలా కేర్ తీసుకున్నారు. సినిమాని ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా చాలా గ్రాండ్ గా నిర్మించారు.
బొమ్మరిల్లులో కోట శ్రీనివాసరావు లాంటి గొప్ప నటుడుతో నటించారు కదా.. ఆ ఎక్స్పీరియన్స్ గురించి?
కోట శ్రీనివాసరావు లాంటి గొప్ప నటుడితో నటించడం నా అదృష్టం. ఆయన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకు న్నాను. ఆయన లేకపోవడం సినిమా పరిశ్రమకు తీరని లోటు.
రామ్ చరణ్, ఎన్టీఆర్, బన్నీ.. ఇప్పుడు పెద్ద పాన్ ఇండియా సినిమాలు చేస్తున్నారు కదా.. మీ కోస్టార్స్‌గా ఎలా అనిపిస్తుంది?
వాళ్లందరూ కూడా నా ఫ్రెండ్స్. చాలా అద్భుతమైన ప్రతిభ ఉన్న హీరోస్. ఇప్పుడు వారిని సూపర్ స్టార్స్‌గా చూస్తున్నప్పుడు చాలా ఆనందంగా అనిపిస్తుంది.

రితేష్‌తో సినిమా చేసే ఆలోచన ఉందా ?
మజిలీ రీమేక్ చేశాం. అది అద్భుతమైన విజయాన్ని ఇచ్చింది. మరో మంచి లవ్ స్టోరీ కుదిరితే సినిమా చేయాలని ఆలోచన అయితే ఉంది.
ఆల్ ది బెస్ట్
థాంక్ యూ

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూలై 18 2025




సినిమాల్లో తన విలక్షణమైన నటనతో తెలుగు ఆడియెన్స్ ను అలరించిన కోట శ్రీనివాసరావు నింగికెగిశారు. ఆదివారం (జులై 13) తెల్లవారు జామున ఆయన తుది శ్వాస విడిచారు. కుటుంబ సభ్యులు, సినీ ప్రముఖులు, అభిమానులు, కళాకారుల అశ్రు నయనాల మధ్య కోట అంత్యక్రియలు పూర్తయ్యాయి.

సినిమా ఇండస్ట్రీలో కోట శ్రీనివాసరావుది ప్రత్యేక స్థానం. 1978లో చిరంజీవి సినిమా ప్రాణం ఖరీదు తోనే ఆయన కూడా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టారు. కమెడియన్ గా ,

# 800 సినిమాల 'కోట'

విలన్ గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా సుమారు 850 సినిమాల్లో నటించారు. కళామతల్లికి కోట అందించిన సేవలకు ప్రతీకగా భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారంతో ఆయనను గౌరవించింది. అలాగే ఆయన నటనా ప్రతిభకు ప్రతీకగా తొమ్మిది నంది అవార్డులు దక్కాయి. కేవలం నటుడిగానే కాకుండా రాజకీయ వేత్తగానూ కోట సత్తా చాటారు. 1999- 2004 మధ్య కాలంలో విజయవాడ తూర్పు ఎమ్మెల్యేగా పనిచేశారు. అయితే ఆ తర్వాత రాజకీయాలను పక్కన పెట్టేసి ఫుల్ టైమ్ నటుడిగా స్థిర పడిపోయారు. ఇటీవల అనారోగ్యంతో ఇంటికే పరిమితమైన ఆయన ఎక్కువగా సినిమాల్లో కనిపించలేదు. అయితే పవన్ కల్యాణ్ హరి హర వీరమల్లులో కోట నటించారని తెలుస్తోంది. ఈ సినిమా జులై 24న విడుదల కానుంది.

సినిమా ఇండస్ట్రీలో సుదీర్ఘ ప్రస్థానం ఉన్న నటుల్లో కోట శ్రీనివాసరావు ఒకరు. 1978 లో సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన ఆయన సుమారు 37 ఏళ్ల పాటు సినిమాల్లో నటించారు. స్టార్ హీరోలతో కలిసి సూపర్ హిట్స్ సినిమాల్లో భాగమయ్యారు. సినిమాల్లో ఉన్నంత కాలం బిజీ ఆర్టిస్టుగా గడిపిన కోటకు ఆస్తులు బాగానే ఉన్నాయని తెలుస్తోంది. శ్రీనివాసం పేరుతో ఫిల్మ్ నగర్ లో ఆయనకు ఒక పెద్ద ఇల్లు ఉంది. దీని మార్కెట్ వ్యాల్యూ కోట్లలోనే ఉంటుందని సమాచారం. ఇక కోట సినిమాల్లో ఉన్నప్పుడు రియల్ ఎస్టేట్ లో కూడా పెట్టుబడులు పెట్టారట. ఇప్పుడు వాటి విలువ కూడా పెరగడంతో ఆయన ఆస్తుల విలువ దాదాపు 80 కోట్లకు పై మాటే అని తెలుస్తోంది. కోట శ్రీనివాస రావు మృతి తెలుగు సినీ పరిశ్రమకు తీరని లోటు. తెలుగు తెరపై చెదిరిపోని ముద్ర వేసుకున్న ఈ దిగ్గజ నటుడు తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో టాలీవుడ్ మొత్తం శోక సంద్రంలో మునిగిపోయింది. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు కోట మృతిపై తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ ఎమోషనల్ అవుతున్నారు. తెలుగు తెరపై క్యారెక్టర్ ఆర్టిస్టుగా, కామెడీ విలన్ గా , కమెడియన్ గా , విలన్ గా, వందల సినిమాల్లో నటించారు కోట శ్రీనివాసరావు. ఈయనని అభిమానించే వారందరు ముద్దుగా కోట అని పిలుస్తారు. సినిమాల్లోకి రాకముందు స్టేట్ బ్యాంకులో పని చేసిన కోట.. మంచి ఉద్యోగం, మంచి జీతం వదిలేసి తనకు సినిమాల్లోకి అడుగులు వేశారు. ప్రాణం ఖరీదు (1978) సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యాడు. అలా ఒక్కొక అడుగు ముందుగు వేస్తూ స్టార్ ఆర్టిస్ట్ గా ఎదిగి అశేష అభిమాన వర్గాన్ని కూడగట్టుకున్నారు కోట శ్రీనివాసరావు. దాదాపు 750కి పైగా సినిమాల్లో నటించి, తనదైన ముద్ర వేశారు. కోట సినీ కెరీర్ లో ఎన్నో అద్భుతమైన సినిమాలు ఉన్నాయి. కామెడీతో ఆడియన్స్ కి పిచ్చెక్కించేవాడు. అలా ఒక్క సినిమాతో ఓవర్ నైట్ లో స్టార్ ఆర్టిస్ట్ గా మారిపోయాడు. ఆ సినిమా పేరే ప్రతిఘటన. ఈ సినిమాతో ఆయన కెరీర్ రే మారిపోయింది. ఈ సినిమా తర్వాత అవకాశాలు కూడా బాగా పెరిగాయి.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర





లువీనా లోధ్ ఒక మోడల్, నటి, సామాజిక కార్యకర్త. ఆమె ప్రముఖ మోడల్ గా సినిమా నటిగా గుర్తింపు పొందారు. ఆమె అనేక సామాజిక కార్యక్రమాలలో కూడా పాల్గొన్నారు. మోడలింగ్ సినిమా రంగాలలో ఆమె చేసిన కృషికి ప్రసిద్ధి చెందారు. ఆమె సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, సమాజంలో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తున్నారు. ఆమె ఒక మోడల్ గా, నటిగా, సామాజిక కార్యకర్తగా బహుముఖ ప్రజ్ఞాశాలి.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూలై 18 2025




సోనియా సాహా

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం చిత్ర
శుక్రవారం జూలై 18 2025




దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'హరి హర వీరమల్లు: పార్ట్ 1 స్వోర్డ్ స్పిరిట్'. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఈ పీరియడ్ యాక్షన్ చిత్రం జూలై 24, 2025న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. మరో పది రోజులలో ప్రేక్షకుల ముందుకు రానున్న 'హరి హర వీరమల్లు' చిత్రంపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. తాజాగా ఈ సినిమా సెన్సార్ నుంచి U/A సర్టిఫికేట్ ను పొందింది.

17వ శతాబ్దపు మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో తెరకెక్కిన చిత్రానికి జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. చారిత్రక యోధుడు వీరమల్లు పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్నారు. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా.. న్యాయం, ధర్మం కోసం పోరాడిన వీరుడి ప్రయాణాన్ని ఈ చిత్రంలో చూడబోతున్నాం. బాబీ డియోల్ ప్రతినాయకుడిగా కనిపించనున్న ఈ చిత్రంలో నిధి అగర్వాల్, నర్గీస్ ఫక్రీ, నోరా ఫతేహి వంటి అద్భుతమైన తారాగణం నటించింది. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం సమకూర్చారు.

ట్రైలర్ విడుదలైన తర్వాత 'హరి హర వీరమల్లు'పై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ప్రేక్షకులతో పాటు సినీ ప్రముఖులు సైతం ట్రైలర్ ను ఎంతగానో ప్రశంసించారు. ఈ చిత్రం వసూళ్ల పరంగా సరికొత్త రికార్డులు నమోదు చేస్తుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

సెన్సార్ బోర్డు సభ్యుల ప్రశంసలు

'హరి హర వీరమల్లు' చిత్రం సెన్సార్ నుంచి U/A సర్టిఫికేట్ ను పొందింది. ఈ చిత్ర నిడివి 2 గంటల 42 నిమిషాలు. ఈ రెండున్నర గంటల వెండితెర అద్భుతం.. సెన్సార్ బోర్డు సభ్యులను ఎంతగానో ఆకట్టుకుంది. ముఖ్యంగా సినిమాకి ప్రధాన బలంగా నిలిచిన ఆకర్షణీయమైన కథనాన్ని, భారీ విజువల్స్ ను వారు ప్రశంసలతో ముంచెత్తారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూలై 18 2025






సిమ్రన్ కౌర్



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర





2019 సెప్టెంబర్ 29న , గ్లామానంద్ సూపర్ మోడల్ ఇండియా గ్రాండ్ ఫినాలే జరిగింది. దేశవ్యాప్తంగా 19 మంది ఫైనలిస్టులు ఈ పోటీలో పాల్గొన్నారు. సిమ్రితి బతిజా మిస్ ఇండియా ఇంటర్నేషనల్ కిరీటాన్ని గెలుచుకుంది. ఈ డిసెంబర్‌లో జపాన్‌లోని టోక్యోలో జరిగే మిస్ ఇంటర్నేషనల్ పోటీలో భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహిస్తుంది. జై బాగ్ ప్యాలెస్‌లో జరిగిన ఈ పోటీలో ముంబైకి చెందిన సిమ్రితి బతిజా, తన్వి మల్హారా కిరీటాన్ని గెలుచుకున్నారు. త్రిష శెట్టి మొదటి రన్నరప్‌గా అపర్ణ ఝా 2వ రన్నరప్‌గా నిలిచారు.

సిమ్రితి ముంబైలోని ములిన్‌కు చెందినది. ఆమె మోడల్‌గా పనిచేస్తుంది జై హింద్ కళాశాల నుండి మాస్ మీడియాలో బ్యాచిలర్ డిగ్రీని కలిగి ఉంది. ఆమె వయస్సు 20 సంవత్సరాలు 5 అడుగుల 7 అంగుళాల పొడవు ఉంటుంది. ఆమె శిక్షణ పొందిన నర్తకి అథ్లెట్. ఆమె భారతదేశంలోని నంబర్ 1 పేజెంట్ శిక్షణా సంస్థ కోకోబెర్రీలో పేజెంట్లకు శిక్షణ పొందింది.

సిమ్రితి బతిజ మిస్ ఇండియా ఇంటర్నేషనల్ 2019 2018లో మిస్ ఇంటర్నేషనల్ పోటీల్లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన తనిష్కా భోసలే సిమ్రితి బతిజకు కిరీటాన్ని అలంకరించారు. 2003 సంవత్సరంలో మిస్ ఇంటర్నేషనల్‌లో భారతదేశం తరపున అత్యున్నత స్థానం షోనాలి నాగరాణికి లభించింది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూలై 18 2025















నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం



సోనాల్ చౌహాన్